
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 40 | మంగళవారం 17 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-



## విశాఖకు చేరిన 65 దేశాల

# నౌక దళాలు

- వైజాగ్ వేదికగా ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ
- హాజరైన రాష్ట్రపతి దౌపది ముర్ము
- మనదేశంలో మొదటి ఐఎఫ్ఆర్ 2001లో ముంబైలో నిర్వహించారు
- రెండవది 2016లో విశాఖలో జరిగింది

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) వేడుకకు విశాఖ వేదిక అయింది. సాహస విన్యాసాలకు, స్నేహపూర్వక దేశాల మధ్య పరస్పర సహకారానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలకు విశాఖ సాగర తీరం ముస్తాబైంది. నేవీ ప్రతినిధులు, నౌకలు, సబ్ మేరియన్లు, ఎయిర్ క్రాఫ్ట్ లు ఒక్కచోట చేరి నిర్వహించే సమీక్షను ఐఎఫ్ఆర్ అంటారు. స్వతంత్ర భారతదేశంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ ఒక పెద్ద ఈవెంట్ ఇది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం విశాఖపట్నం చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. మనదేశంలో మొదటి ఐఎఫ్ఆర్ 2001లో ముంబైలో నిర్వహించారు. రెండవది 2016లో విశాఖలో జరిగింది. 2026లో మూడవ ఐఎఫ్ఆర్ ను కూడా విశాఖపట్నంలో నిర్వహిస్తూ మన దేశం ఆతిథ్యమిస్తోంది. ఈనెల 15 నుండి - మిగతా3లో



## బీసీ హాస్టళ్లలో 1,291 పారిశుధ్య కార్మికుల పోస్టుల భర్తీ

**-- 142 కుక్, కమాటీల పోస్టులు కూడా.. కొత్తగా 10 ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటు**

**-- అసెంబ్లీలో మంత్రి ఎస్. సవిత**

**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 17):**

త్వరలో బీసీ హాస్టళ్లలో 1,291 మంది పారిశుధ్య సిబ్బంది, 142 మంది కుక్ కమాటీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకులాలను స్థాపించబోతున్నామని, ఆరు గురుకులా పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేట్ చేయబోతున్నామన్నారు. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నామని, ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో వారికి అవకాశమివ్వనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో సముద్రంలో చేపల వేట ఉపశమన పథకం, తల్లికి వందనం, దీపం--2, ఆటో డ్రైవర్ సేవలో, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా ఫించన్ల కింద 1,59,99,934 మంది బీసీ లబ్ధిదారులకు రూ.31,331.25 కోట్లు అందించామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే సీహెచ్.వంశీకష్ణ ప్రశ్నకు మంత్రి సవిత స్పందించారు. అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రెండు కళ్లలాంటి వారన్నారు. బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. 2014--19లోనూ, ప్రస్తుతం బీసీలను అన్ని విధాలా ఆదుకోడానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు -

మిగతా2లో



## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై


# చర్యలు తీసుకుంటాం

- సాఫ్ట్ వేర్ సమస్య వల్ల అసెంబ్లీ సమావేశాలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయన్న అయ్యన్నపాత్రుడు
- వైసీపీ వాళ్లు గుంతలు తవ్వే రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు
- సభకు రాకుండా జీతభత్యాలు తీసుకోవడం సరికాదని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్య

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు గంట ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ... సాఫ్ట్ వేర్ సమస్యే దీనికి కారణమని చెప్పారు. టెక్నికల్ సమస్య వచ్చినప్పుడు ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. వైసీపీ వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారని... గతంలో ఫేస్ టు ఫేస్ రాజకీయాలు ఉండేవని... ఇప్పుడు వైసీపీ వాళ్లు వెనక నుంచి గుంతలు తవ్వే రాజకీయాలు చేస్తున్నారని - మిగతా3లో

## అనంతలో జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ



**జర్నలిస్టులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు**

**ఈనెల 19వ తారీకు లోపు పేర్లు నమోదు చేసుకోవాలి**

**మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ**

**అంకుశం ప్రతినిధి అనంతపురం ఫిబ్రవరి 17**

అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ టు వీలర్ వాహనం కలిగి ఉన్న వారందరికీ ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు జిల్లా ఎస్పీ పి జగదీష్ ఇటీవల జిల్లాలో తీసుకున్న అద్భుత నిర్ణయం నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమానికి మద్దతుగా ఎస్పీ మాటలకు అనుగుణంగా - మిగతా2లో

APWJU
ANDHRA PRADESH WORIKING JOURNLIST UNION

## పాఠశాలల్లో రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలు

**వైసీపీ హయాంలో తెచ్చిన జీవోతో ప్రభుత్వ స్కూళ్లకు బాలల దూరం**

**వన్ క్లాస్ -వన్ టీచర్ పాఠశాలలను 33శాతానికి పెంచాం**

**శాసనసభలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్**

**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 17):**



గత ప్రభుత్వం 2019--24 నడుమ జీవో 117 తేవడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక జీవో 117 రద్దుచేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ...గత ప్రభుత్వం నాడు--నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా పాఠశాల విద్యాభివద్ధిలో వన్ క్లాస్ -- వన్ టీచర్ విధానం చాలా కీలకమైంది. గతంలో 3శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ -- వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33శాతానికి పెంచాం. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అంది, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చాం. ఏపీలో 5స్టార్ రేటింగ్ ఉన్నవి లేవు. 40శాతం 1,2లో స్టార్ లో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నది ప్రజాప్రభుత్వ లక్ష్యం. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత మాపై ఉంది. ఎక్కడ క్లాస్ రూమ్స్ అవసరం ఉందో, అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించాం. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయి. బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ. వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది. 2014--19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# పాపం... కొణతాల..

**విశాఖపట్టణం :** సీనియర్ మోస్ట్ లీడర్. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా పేరున్న నేత.. గతంలో ఓసారి మంత్రి అయ్యారు. గత రెండేళ్లుగా అమాత్య యోగంపై తెగ ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆయన అంచనాలు తలకిందులు అవుతూ వస్తున్నాయి. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఆ పొలిటీషియన్ తన స్టైల్‌ను మార్చేశారన్న టాక్ వినిపిస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇప్పుడున్న పొలిటీషియన్లందరి కంటే ఆయన చాలా సీనియర్. ఒకప్పుడు జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పేవారు. 1989లోనే ఫస్ట్ టైమ్ కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత అదే సీటు నుంచి మరోసారి ఎంపీ అయ్యారు. ఇక 2004లో ఎమ్మెల్యే అయి ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ఏకైక మంత్రిగా ఐదేళ్లు తన హవా నడిపించారు కొణతాల. ఇక 2009లో ఓడిపోవడంతో ఆయన పొలిటికల్ గ్రాఫ్ ఎత్తు పల్లాలు చూడాల్సి వచ్చింది. అప్పుడు గనుక కొణతాల గెలిచి ఉండి ఉంటే రాజకీయం వేరేగా ఉండేదని చెప్తుంటారు. 2009లో ఓటమితో పదిహేనేళ్ల పాటు పొలిటికల్‌గా చాలా ఇబ్బందులను ఫేస్ చేశారు కొణతాల. అయితేనేం 2024లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలిచి మరీ కొణతాలకు సీటు ఇచ్చారు. అలా ఆయనకు తిరిగి ఎమ్మెల్యేగా చాన్స్ దక్కింది. అయితే ఒకప్పుడు విశాఖ జిల్లాలో సింగిల్ హ్యాండ్ గణేష్‌లాగా హవా నడిపించిన కొణతాల..ఇప్పుడు అందరిలానే ఎమ్మెల్యేగా ఉండిపోవాల్సి వచ్చింది. కానీ బ్యాక్ గ్రౌండ్ చూస్తే మాత్రం అయ్యో..అంత పెద్ద నాయకుడు ఇలా ఉండిపోయారేంటన్న చర్చ కూడా నడుస్తుంది.అయితే ఇప్పుడు జనసేనలో సీనియర్ మోస్ట్ లీడర్లలో అనకాపల్లి జిల్లాకు చెందిన కొణతాల రామకృష్ణ ఒకరు. ఈ క్రమంలో విశాఖ జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర పాలిటిక్స్‌పై పూర్తి అవగాహన ఉన్న కొణతాలకు మంత్రి పదవి దక్కుతుందని అంతా ఊహించారు. పైగా బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిగా ఉన్నారాయన. ఆ సామాజికవర్గానికి 25 ఏళ్ల క్రితం చివరి సారిగా మంత్రి



యోగం దక్కింది. మళ్లీ ఇంతవరకూ ఆ ఛాన్స్ రానే లేదు. దాంతో విశాఖలో అనేక నియోజకవర్గాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చూపించగల గవర సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. కానీ అది ఎందుకో కుదరలేదు.ఇక ఈ ఏడాది మధ్యలో మంత్రి వర్గ విస్తరణ జరగబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. దాంతో అనకాపల్లి జిల్లా నుంచి కొణతాల రామకృష్ణకు జనసేన కోటాలో మంత్రి పదవి ఖాయమని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చారు. పార్టీకి మరో మంత్రిపదవి దక్కితే అది నాగబాబుకు ఇస్తారనే చర్చ ఉండేది. అయితే ఒకే కులానికి ..ఒకే కుటుంబానికి అన్ని పదవులు ఇచ్చారన్న విమర్శలు ఫేస్ చేయాల్సి వస్తుందని జనసేన అధినాయకత్వమే..నాగబాబును మంత్రి చేయాలనుకున్న డెసిషన్‌ను వెనక్కి తీసుకున్నట్లు చెబుతుంటారు. దీంతో బీసీల నుంచి కీలక నేతకు మంత్రి పదవి ఇస్తే బాగుంటుందన్న ఆలోచన జనసేనలో ఉందని అంటున్నారు. పైగా గోదావరి జిల్లాల తర్వాత ఉత్తరాంధ్ర జిల్లాలలో జనసేనకు మంచి బలం ఉంది. ఆరు ఎమ్మెల్యే సీట్లను ఇక్కడ ఆ పార్టీ గెలుచుకుంది. ఫ్యూచర్ పాలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని కొణతాలకు మంత్రి పదవి ఇవ్వొచ్చన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మంత్రి పదవి రేసులో కొణతాల ఉన్నారని చర్చ జరుగుతున్న వేళ..బడ్జెట్ సమావేశాలలో ఆయన ఏకంగా సీఎం చంద్రబాబు ఫ్యామిలీ మొత్తాన్ని పొగిడేశారు. చంద్రబాబు, లోకేశ్‌ను మాత్రమే కాదు భువనేశ్వరి, బ్రాహ్మణి, ఆఖరికి దేవాంశ్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు కొణతాల. ఒకే కుటుంబంలో అందరూ ప్రతిభావంతులే అని కొణతాల చెప్పుకొచ్చారు. ఈ మధ్య ఆ కుటుంబంలోని వారంతా వివిధ రంగాల్లో సత్తా చాటి అవార్డులు అందుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేసి చర్చకు తెరదీశారు. అయితే ఉన్నట్లుండి ఆయన చంద్రబాబు కుటుంబాన్ని మొత్తం పొగిడేయడం హాట్ టాపిక్ అవుతోంది. పైగా జనసేన ఎమ్మెల్యేగా ఉంటూ టీడీపీ వారి కంటే ఎక్కువగా బాబు కుటుంబాన్ని కొణతాల పొగడటం వెనక మంత్రి పదవి కోరికలు ఉన్నాయా అన్న చర్చ సాగుతోంది.కొణతాలకు మంత్రి పదవి ఇవ్వాలా? వద్దా? అనేది పవన్ నిర్ణయమని..కొణతాల చంద్రబాబును పొగిడింది మంత్రి అందుకోసమేనన్న ప్రచారం సరికాదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా తన పొలిటికల్ ట్రాక్ రికార్డ్ లో ఎప్పుడూ రెబల్ స్టార్‌గా ఉన్న కొణతాల..గతంలో ఎప్పుడూ ఇంతలా ఎవరినీ పొగడలేదన్న చర్చ మాత్రం ఆసక్తికరంగా మారింది.

# రోజుకో ఏడుగురు ఎమ్మెల్యేలతో భేటీ

**విజయవాడ :** పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటిదాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయ్. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు నియోజకవర్గంలో సమస్యలు ఏంటి.?ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మీకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది. ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడిక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట.అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకూ ఈ భేటీలు జరగనున్నాయి. రోజూ ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజక వర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారటగత ప్రభుత్వ హయాంలో సీఎం



అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుండిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు.మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట.ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి “ఎక్స్” వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్.. కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి..అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు

# అనంతలోజర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ హెల్మెట్లు ధరించే విధంగా చూడాలన్న లక్ష్యంతో జర్నలిస్టులు ఎవరు రోడ్డు ప్రమాదానికి గురికాకుండా ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు

జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్నిఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సంయుక్తంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి జర్నలిస్టు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో రాప్తాడు, శింగనమల, తాడిపత్రి, రాయదుర్గం, కళ్యాణ్ దుర్గం, గుంతకల్, గుత్తి, ఉరవకొండ మండల రిపోర్టర్లు తదితర నియోజకవర్గాల్లో ఉన్నటువంటి పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్లు, ఫోటోగ్రాఫర్లు, సబ్ ఎడిటర్లు, ప్రింట్ మీడియా, చిన్న పత్రికలు యూట్యూబ్ ఛానల్స్ , సీనియర్ జర్నలిస్టులు, వెటర్న్ జర్నలిస్టులు అందరూవర్కింగ్ జర్నలిస్టులు అందరూ హెల్మెట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి అన్నారు ఈనెల19 తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు వారి పేర్లు అనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం సప్తగిరి సర్కిల్ వద్దగాని లేదా అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో వారి పేర్లను నమోదు చేసుకుని వచ్చునని మచ్చా రామలింగారెడ్డి అన్నారు జిల్లా వ్యాప్తంగా పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి పేర్లను నమోదు చేసుకుని హెల్మెట్ తీసుకోవాల్సిందిగా మచ్చా రామలింగారెడ్డి కోరారు

పేర్లు నమోదు చేసుకున్న వర్కింగ్ జర్నలిస్టుల కు మాత్రమే హెల్మెట్లు ఇవ్వడం జరుగుతుంది గమనించగలరు

హెల్మెట్ కావాలన్నా వారు నమోదు చేసుకోవాల్సిన వారు ఈ నెంబర్లకి ఫోన్ చేసి వారి వివరాలను నమోదు చేసుకోగలరు ఆధార్ కార్డు మీడియా కార్డు జిరాక్స్ కాపీ అందజేయగలరు

మచ్చా రామలింగారెడ్డి
చీఫ్ ఎడిటర్ వీ==69జ,
అంకుశం పత్రిక
9849152149
7386958666

ఎస్ వెంకటేశ్వర్లు
రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ
సెల్ ఫోన్ నెంబర్ 95336 33213

లిడి రాజగోపాల్‌లిసీనియర్ జర్నలిస్ట్ సెల్ ఫోన్ నెంబర్ 97054445 90లిఖ విజయ్ రాజులి

సెక్రెటరీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ కొడిమి జర్నలిస్ట్ కాలనీ
9490062555

## విశాఖకు చేరిన 65 దేశాల నౌక దళాలు

-మొదటిపేజీ తరువాయి

26 వరకు భారత్ దేశంలో అతి పెద్ద ఇఫర్ మరియు మిలన్ సంయుక్త సమీక్ష, విన్యాసాలు జరగనుంది. 18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యుద్ధనౌకల సమీక్ష చేయనున్నారు. మంగళవారం మీడియాతో ముందస్తు సమీక్షా నిర్వహించడం జరిగింది.నౌకల పెరేడ్ ను పరిశీలిస్తారు. 71 నౌకలు ఆరు వరసల్లో బారులు తీరుతాయి. ఇందులో 19 విదేశీ నౌకలు, 45 భారత నౌకా దళం, కోస్ట్ గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు ఉంటాయి. 65 దేశాల నుండి నౌక దళాలు పాల్గొంటున్నాయి. 2026 లో ఏకంగా మిలాన్ తో పాటు అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్), భారత సముద్ర నౌకాదళ చర్చా గోష్టి కూడా జరుగుతోంది. ఇందులో 65 దేశాలు పాల్గొనడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. నావికా బలాన్ని చాటేలా మిలాన్. దేశ నావికా బలాన్ని చాటేలా మిత్ర దేశాలతో బంధం పెంచేలా మిలాన్ నిలుస్తోంది. ఈసారి భారతదేశం మిలాన్--2026 కు అధ్యక్షత వహిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖ బీచ్ రోడ్ లో సిటీ పెరేడ్ జరగనుంది. తొలిసారిగా 1995లో అండమాన్ నికోబార్ రాజధాని పోర్టు బ్లెయిర్ లో కేవలం నాలుగు దేశాలతో ” . నాడు 'లుక్ ఈస్ట్ పాలసీ' ప్రారంభమైంది. ఇండోనేషియా, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్ దేశాలు భారత ఆధ్వర్యంలో సంయుక్త విన్యాసాలు చేపట్టాయి. తర్వాత 2022లో విశాఖ తీరాన జరిగిన'మిలాన్' లో మొత్తం 39 దేశాలు పాల్గొన్నాయి. 2024లో అతిపెద్ద ఎడిషన్ గా 51 దేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ విన్యాసాల్లో భారత్ ప్రతిష్టాత్మకమైన యుద్ధ విమాన వాహక నౌకలైన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐ ఎన్ ఎస్ విక్రమాదిత్యలు పాల్గొనడం విశేషం. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర ప్రముఖులు పాల్గొనున్నారు. అలాగే భారత నావికాదళం నిర్వహణలో జరిగే ఈ ఈవెంట్ కు ప్రపంచ నలుమూలల నుంచి నావికులు హాజరవుతున్నారు.

## పాఠశాలల్లో రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలు

-మొదటిపేజీ తరువాయి

ఏర్పడింది. అంతేకాకుండా పాఠశాల విద్యాభివద్ధిలో వన్ క్లాస్ – వన్ టీచర్ విధానం చాలా కీలకమైంది. గతంలో 3శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ – వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33శాతానికి పెంచాం. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అంది, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చాం. ఏపీలో 5స్టార్ రేటింగ్ ఉన్నవి లేవు. 40శాతం 1,2లో స్టార్ లో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నది ప్రజాప్రభుత్వ లక్ష్యం. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత మాపై ఉంది. ఎక్కడ క్లాస్ రూమ్స్ అవసరం ఉందో, అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించాం. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయి. బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ. వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది. 2014--19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. సభకు హాజరుకాని వైసీపీ సభ్యుల గురించి మాట్లాడుతూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత విధులను సక్రమంగా నిర్వహించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలని అన్నారు. సభకు రాకుండా జీతభత్యాలు తీసుకోవడం సరికాదని చెప్పారు. విధులకు హాజరుకాని ఉద్యోగులకు జీతం కట్ చేస్తారని... ఆ నిబంధన ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించదని ప్రశ్నించారు. చాలా దేశాల్లో రీకాల్ విధానం ఉందని... మనది ప్రజాస్వామ్య దేశం కావడంతో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తోందని స్పీకర్ తెలిపారు. సభ్యులు అసెంబ్లీకి రావడమే కాదు... సభలో ఎన్ని గంటలు, నిమిషాలు కూర్చున్నారో కూడా ఈ వ్యవస్థ ద్వారా నమోదవుతోందని తెలిపారు

## నిందితుడిని వదిలిపెట్టేది లేదు

-మొదటిపేజీ తరువాయి

రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్ ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

హోం మంత్రి వంగలపూడి అనిత కూడా బాలిక కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, బెయిల్ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పెద్దల భరోసాతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించి, బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించేందుకు అంగీకరించారు.

## బీసీ హాస్టళ్లలో 1,291 పారిశుధ్య కార్మికుల పోస్టుల భర్తీ

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారన్నారు. ఆదరణ 1.0, ఆదరణ 2.0 పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారని, త్వరలో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నారని వెల్లడించారు. బీసీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్త అనే పాలసీ ద్వారా బీసీలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. 1,100 బీసీ సంక్షేమ హాస్టళ్లలో 84,446 మంది విద్యార్థులకు వసతి, 109 ఎంజేపీ గురుకులా పాఠశాలల్లో 39,832 మందికి వసతితో పాటు విద్యా బోధన చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. పీఎం--యశ్వసీ పథకం కింద 3,05,840 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా రూ.145 కోట్లు విడుదల చేశామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు హాస్టళ్లు, గురుకులాల్లో యూపీఎస్ లు, ఆర్వో ప్లాంట్లు, దోమ తెరలు, వంటగది పాత్రలు వంటి సౌకర్యాలు అందించడానికి రూ.69.33 కోట్లు మంజూరు చేశామన్నారు. హాస్టళ్లలో 1,291 మంది పారిశుధ్య సిబ్బందిని, 142 మంది అదనపు వంటవారిని, కామాటీ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నామన్నారు. రూ.160.60 కోట్లతో ఎంజేపీ గురుకుల పాఠశాలల్లో నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టమాన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద హాస్టళ్లలో 971 మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆ పనులన్నీ పురోగతిలో ఉన్నాయన్నారు. ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ట్రాక్ సూట్లు, బూట్లు అందించామన్నారు. కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకులాలను స్థాపించబోతున్నామని, 6 ఎంజేపీ గురుకులాలను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేట్ చేయబోతున్నామని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు(ఎంటీఎఫ్) కోసం రూ.420.72 కోట్లు, ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ (ఆర్టీఎఫ్) కోసం రూ.933.76 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్రంలో 13 బీసీ స్టడీ సర్కిళ్లతో పాటు విజయవాడలోని గొల్లపూడిలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ కోసం ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశామని మంత్రి సవిత తెలిపారు.

## డిజిటల్ అటెండెన్స్ శాసనమండలిలో ఎందుకు లేదు?: బొత్స సత్యనారాయణ

శాసనసభలో డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ వ్యవస్థను శాసనమండలిలో ఎందుకు అమలు చేయడం లేదని వైసీపీ సభ్యుడు బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో పందికొవ్వు, జంతువుల కొవ్వు కలిపారని ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవాలు తేలాలని సుప్రీంకోర్టు సిట్ నియమించిందని చెప్పారు. దర్యాప్తులో కొన్ని ఆశ్చర్యకర విషయాలు, ప్రజలు జీర్ణించుకోలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. టాయిలెట్లలో వాడే కెమికల్స్ లడ్డూలో కలిపారని సీఎం మాట్లాడటం

# విజయవాడ నగరాభివృద్ధిలో ముస్లింల పాత్ర మరువలేనిది






**– ముస్లిం పేద మహిళలను ఆదుకునేందుకు సహకారం అందిస్తాను**

**– రంజాన్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్**

**అంకుశం ప్రతినిధి విజయవాడ : ఫిబ్రవరి 17 :** రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా మర్కజ్ ఇమామ్ ఇబ్నే బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం పంజా సెంటర్ వద్ద గల షా జహర్ ముసాఫిర్ ఖానాలో పేద ముస్లిం మహిళలకు రేషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరై ముస్లిం మహిళలకు రేషన్ కిట్స్ పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఫతావుల్లా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 400 మంది ముస్లిం పేదలకు రూ.2,500 విలువ గల రేషన్ కిట్స్ పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సోసైటీ చేస్తున్న సేవలను కొనియాడారు. మర్కజ్ ఇమామ్ ఇబ్నే బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సోసైటీకి తన పూర్తి సహకారం వుంటుందని , ఇటువంటి సోసైటీలు దేశ అభివృద్ధికి దోహదపడతాయన్నారు. రంజాన్ మాసం బుధవారం నుంచి ప్రారంభం కానున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరలంతా రంజాన్ మాసంలో దేశ అభివృద్ధి కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్ధనలు చేయాలని ఆకాంక్షించారు. ఆటోమొబైల్ రంగంలో ముస్లిం సోదరుల పాత్ర ఎంతో వుందని, నగరాభివృద్ధిలో వారి పాత్ర మరువలేనిదన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అండగా వుంటుందని స్పష్టం చేశారు. అలాగే ముస్లిం పేద మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించే విధంగా తోడ్పాడు అందించాలని మర్కజ్ ఇమామ్ ఇబ్నే బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సోసైటీ నిర్వాహకులకు ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు. గత ఏడాది కాలం నుంచి మహిళలకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేశినేని ఫౌండేషన్ ద్వారా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి సహాయ సహకారాలు అందిస్తానని సోసైటీ నిర్వాహకులకు తెలిపారు. ముస్లిం సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు..

ఈ కార్యక్రమంలో మర్కజ్ మజీద్ ఇమామ్ మౌలానా అబూ హోరేరా మదని, తెలుగు ప్రసంగికులు మౌలానా రబ్బాని, హనీఫ్ లతో పాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 17 :** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లోనిబుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రారంభించారు.

– ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ కూడా తప్పనిసరిగా ఆల్బెండజోల్ 400 ఎంజి టాబ్లెట్ ను నమిలి మింగాలన్నారు. సంవత్సరంలో రెండు సార్లు ఈ టాబ్లెట్ వేసుకోవడం వల్ల నులిపురుగులు నశించి మనం తిన్న ఆహారం బలాన్ని ఇచ్చి పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా అనీమియా నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని, ప్రస్తుతం జనాభాలో 33 శాతం ప్రజలు అనీమియాతో బాధపడుతున్నారని, దీన్ని రెండు శాతంకు తీసుకురావడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ప్రయత్నిస్తుందన్నారు. ఇందుకు ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరు పనిచేయాలని, అనీమియా నుండి విముక్తి పొందడానికి ఆరోగ్యకరమైనటువంటి అలవాట్లును అలవర్చుకోవాలని, ముఖ్యంగా పిల్లలు చదువుపై దృష్టి కేంద్రీకరించి ఉన్నత చదువులు చదువుకోవడానికి నులిపురుగుల నివారణ ఎంతో ముఖ్యమని తెలిపారు.లిఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పీడీ అరుణ కుమారి, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, ఆర్బిఎస్కే పిఓ డా.విష్ణుమూర్తి, మండల తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్ రాజు, ఎంఈఓ లింగా నాయక్, ఎంపీపీ సునీత, ఆర్బిఎస్కే మేనేజర్ రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యులు డా.ఇందిరా ప్రియదర్శిని, డా.వినోద్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగాధర్, ఇతర సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## అల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నివారణ

**-ఎంపీడీఓ బి.విజయలక్ష్మి**



**రాప్తాడు అంకుశం న్యూస్ ఫిబ్రవరి 17:** పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన రాకుండా ఉండేందుకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రాప్తాడు ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనత , పోషకాహార లోపం పిల్లలలో ఉండదని, చదువుపై ఏకాగ్రత, నేర్చుకొనే సామర్థ్యము పెరుగుతుందన్నారు. 1-19 సంవత్సరము పిల్లలందరూ తప్పక మాత్రలు వేసుకోవాలన్నారు. డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ చేతి వేళ్ల గోళ్లను శుభ్రంగా వుంచుకోవడంతోపాటు బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలకాలన్నారు. కూరగాయలు, పండ్లను శుభ్రమైన నీటితో కడిగి తినాలన్నారు. ఆహారం తినక ముందు, తిన్న తరువాత సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ, డిప్యూటీ ఎంపీడీఓలు అచ్యుతానంద, అశోక్ బాబు, సీహెచ్ఓ శివప్రసాద్, హెచ్ఎం రాజేశ్వరి, సూపర్వైజర్ నరసింహ, ఏఎన్ఎం ఝాన్సీ, ఆశా కార్యకర్త గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండలోని ప్రభుత్వ గొర్రెల క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**అంకుశం న్యూస్ పెనుగొండ ఫిబ్రవరి 17:** శ్రీ సత్య సాయి జిల్లాలోని పెనుగొండ నియోజకవర్గంలో గల గొర్రెల క్షేత్రం నందు క్షేత్రం యొక్క విస్తీర్ణం గొర్రెల సంఖ్య ఏమైనా సాంకేతిక పద్ధతులు వాడుతున్నారా వంటి విషయాలు అరాతీశారు గొర్రెలక్షేత్రం ఏర్పాటు ఎప్పుడు చేసిన లక్ష్యాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు . గొర్రెలక్షేత్రం విస్తీర్ణం నుండి మెడికల్ కాలేజీ, MIG కాలనీలకు ఎంత విస్తీర్ణం కేటాయించారో కనుక్కోవడం జరిగింది .అలాగే ప్రస్తుతం గొర్రెలక్షేత్రం క్రింద ఉన్న విస్తీర్ణం ను అన్యాక్రాంతం కాకుండా కాపాడుటకు పలు సూచనలు చేశారు సెల్వి కల్చర్ ను చేపట్టి చెట్ల సంఖ్య ను పెంచుటకు గల అంశాలను పరిసీలించాలని సూచించారు.దఉపాధి హామీ పథకం క్రింద ఏమైనా చెక్ డ్యామ్ ల నిర్మాణం అవకాశాలను పరిశీలించి నివేదిక తయారు చేయాలనీ సూచించడం జరిగింది గొర్రెల క్షేత్రం చుట్టూ రక్షణ కొరకు కంచె ఏర్పాటుకు అంశాలను పరిశీలించాలని సూచించారు .ఈ కార్యాక్రమం లో జిల్లా పశువైద్యాధికారి ణతీ చీ శుభదాసు, ణతీ కాంతమ్మ,డిప్యూటీడైరెక్టర్ గొర్రెలక్షేత్రం పెనుకొండ, ణతీ నాగేంద్ర పశువైద్యాధికారి , గంగాధర్ మరియు పెనుకొండ తహశీల్దార్ స్వాతి పాల్గొనడం జరిగింది.

## ఆక్వాకల్చర్‌కు విద్యుత్ సబ్సిడీలో రెండు రకాల అమలు

### అసెంబ్లీలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 17):** ఆక్వారైతులకు ఒకే రకమైన విద్యుత్ సబ్సిడీ పై అసెంబ్లీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. ఆక్వాకల్చర్ కు ఇచ్చే విద్యుత్ సబ్సిడీలో జోన్ నాన్ జోన్ విధానం అమలు చేస్తున్నాం. జోన్ నాన్ జోన్ కింద లబ్ధిదారులు గుర్తించే ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేవు. లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ చేపట్టింది. ఏపీఈఆర్సీ ఆదేశాల ప్రకారం ఆక్వాకర్చర్ కు యూనిట్ కు రూ. 3.85 గా వసూలు చేయాలి. కూటమి ప్రభుత్వం ఆక్వా రైతుల కోసం రూ. 2.35 సబ్సిడీతో యూనిట్ కేవలం రూ. 1.50 కే ఇస్తుంది. వైసీపీ ప్రభుత్వం నోటిఫైడ్ ఆక్వాకల్చర్ జోన్ లో పది ఎకారాలకు మాత్రమే పరిమితం చేసింది. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ ఆక్వా రైతుల సంక్షేమం కోసం కషి చేసింది. అక్వా రైతులను మోసం చేసిన ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిదే. గతంలో కంటే కొత్తగా 50 వేల ఆక్వాకల్చర్ కనెక్షన్లు అదనంగా మంజూరు చేశాం. 5 లక్షల 21 వేల మంది ఆక్వా రైతులకు యూనిట్ రూ. 1.50 కే ఇస్తున్నాం అని వెల్లడించారు.

## 5వ జాతీయ స్థాయి వీల్ చైర్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన ఏసీఏ ప్రెసిడెంట్, ఎంపీ కేశినేని శివనాథ్

**అంకుశం ప్రతినిధివిజయవాడ : ఫిబ్రవరి 17:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆదేశాల మేరకు డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ , ఆంధ్రప్రదేశ్ వీల్ చైర్ & డిసేబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5వ జాతీయ స్థాయి వీల్ చైర్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ కమిటీ సభ్యులు యడ్లపల్లి సూర్యనారాయణ తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ఈ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ నెల 23 నుంచి 28 వరకు విశాఖపట్నంలోని గుల్లేపల్లి స్పోర్ట్స్ అరేనా గ్రౌండ్స్‌లో నిర్వహించే 5వ జాతీయ స్థాయి వీల్ చైర్ క్రికెట్ టోర్నమెంట్ లో దేశంలోని పలు రాష్ట్రాల నుండి వీల్ చైర్ క్రికెట్ జట్లు పాల్గొంటారని ఎంపీ కేశినేని శివనాథ్ కు యడ్లపల్లి సూర్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర దివ్యాంగుల క్రికెట్ సంఘం సభ్యులు మేక శ్రీనివాసరావు, కె.సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర షిరిడి సాయిబాబా మందిరం 21వ వార్షికోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి దంపతులు





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 17:** బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఆంధ్ర షిరిడి సాయిబాబా మందిరం 21వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు ఆలయానికి విచ్చేసి సాయిబాబాని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులను దుస్సాలువాతో సత్కరించారు.సాయిబాబా కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దంపతులతో పాటు ఎంపీటీసీ సభ్యులు సబ్బెళ్ళ సుజాత వీర్రాఘవ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు కోణాల కృష్ణారెడ్డి, సత్తి సుబ్బారెడ్డి, సత్తి శ్రీనివాస్ రెడ్డి (ఎల్ఐసీ), గొర్రెపూడి శ్రీనివాస్, బుచ్చిలింగం, నల్లమిల్లి రత్నారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## నార్కోటిక్స్, గంజాయి నిల్వ కేంద్రం కోసం స్థల పరిశీలన



**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 17 :** అనంతపురం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలోని ఎఆర్ ప్రధాన కార్యాలయం (స్వాధీనం చేసుకున్న గంజాయి నిల్వ స్థానం) వద్ద మంగళవారం నార్కోటిక్స్, గంజాయి నిల్వ కేంద్రం కోసం జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి జస్టిస్ ఈ.భీమారావు, మొదటి అదనపు జిల్లా జడ్జి మరియు నార్కోటిక్ డ్రగ్స్ కోర్టు జడ్జి సి.సత్యవాణి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు స్థల పరిశీలన చేశారు. త్వరితగతిన నార్కోటిక్స్, గంజాయి నిల్వ కేంద్రం కోసం స్థల పరిశీలన సర్వే పూర్తి చేయాలని మండల సర్వేయర్, ఆర్.అండ్.బి ఎస్ఈ, తదితర శాఖల అధికారులకు జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి, జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి నీలకంటేశ్వర్ రెడ్డి, డిటిసి డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, డిసిఆర్బి సిఐ వలీ భాష, ఆర్ఐలు మధు, పవన్ కుమార్ ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, తహసీల్దార్ మోహన్ కుమార్, నగరపాలక సంస్థ ఈఈ షాకీర్, మండల సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశంసలు అందుకున్న కేదారేశ్వర మంచు లింగం



**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 17:** ధర్మవరం పట్టణం ఎల్ సికే పురంలో 2026 మహాశివ రాత్రి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ అమర్నాథ జ్యోతిర్ మంచు లింగాన్ని ప్రతిష్టించి పూజలు చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు వీరిలో అఖిలాండేశ్వరి, సాన్విక శ్రీ మరియు శిరసాల పద్మ హరి వారి ఇంట్లో కొలువుతీరిన భోలే నాథుడు., ని భూపాల్ రాజు సైతం అభినందించారు. బిల్వపత్రి రుద్రాక్షల, పంచామృతాల ఫల- పుష్పాలతో అభిషేకము పూజా కార్యక్రమం చేసి ఆ నీలకంటుడికి జాగారణ చేయడం జరిగింది. పంచభూతాల సాక్షిగా సకల ప్రాణులును, ధర్మవరం చేనేత పరిశ్రమ ను హరిహర లు కాపాడాలని వారు కోరారు..!

## ఇంటర్ విద్యార్థిణి లకు ధ్యాన శిక్షణ



**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 17:** ఇంటర్ విద్యార్థిణి లకు విద్యా విలువలు పెంపొందించడం కోసం మానసిక ఆరోగ్యం వికాసం కోసం ప్రతీ ఒక్కరూ ధ్యానం చేయాలని శ్వాస మీద ద్యాస పెట్టి ధ్యానం చేయడం ద్వారా విద్యార్థిణి లు తమ తమ చదువులు సైతం ఏకగ్రత తో కొనసాగించి,పరీక్షలలో విజయం సాధించగలరని ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి పేర్కొన్నారు పిరమిడ్ మాస్టర్స్, ఆమన్ హనీ అలీఖాన్, విజయవాడ వారు, మరియూ స్థానిక పిరమిడ్ మాస్టర్స్ బండి రాము, కాశీ విశ్వనాధ్ తదితరులు పాల్గొన్న .ఈ కార్యక్రమశీ ద్వారా ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థినిలకు పిరమిడ్ ధ్యానం పై అవగాహన కల్పించారు. ఎటువంటి ఆటంకం లేకుండా మనసు ఏకాగ్రత తో ఈ ధ్యానం ద్వారా ఉన్నత విద్య కు సోపానం కల్పించవచ్చు న్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు ప్రభాకర్, మల్లికార్జున, పెద్దన్న, మునుస్వామి నాయుడు,హిస్టరీ అధ్యాపకురాలు శ్రీ మతి కె.మహాలక్ష్మిదేవి,పద్మజ, శాంతి వనిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యత ఉండాలి

- ఎంఈఓలు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 17:** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత లేదంటూ వచ్చిన ఫిర్యాదులపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. అయితే ఈ పథకం నిర్వహణపై ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహిస్తూ లోపాలను గుర్తిస్తోంది. ఈ క్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ఓ పాఠశాలలో భోజనం నాణ్యత బాగాలేదని తల్లిదండ్రులు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంఈఓలతో పాటు ఇతర అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. భోజనం అధ్వాన్నంగా ఉందని తల్లిదండ్రులు చెబుతున్నారంటే అధికారుల పర్యవేక్షణ ఏమైందని ప్రశ్నించారు. ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వారికి తోచింది పెడుతామంటే కుదరదని.. ప్రభుత్వం నిర్దేశించినా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రతి రోజు ఏదో ఒక పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు



నిర్వహించాలన్నారు. లోపాలు గుర్తిస్తే.. వెంటనే ఏజెన్సీపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పిల్లలు తినే ఆహారాన్ని పరిశీలించాలని.. అవసరమైతే రుచి చూసి మార్పులు చేయాలన్నారు. ఏజెన్సీ వారు వినకపోతే.. డీఈఓకి తెలియజేయాలన్నారు. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో తీసుకొచ్చిన ఈ పథకంలో లోపాలను సహించేది లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం తాను కూడా నేరుగా పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్నభోజన నాణ్యతను పరిశీలిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# రీసర్వే పనులను వేగవంతం చేయాలి

- : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్
- : సింగనమల మండలం చక్రాయపేట గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 17 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో- రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం సింగనమల మండలం చక్రాయపేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీసర్వే పథకం కింద చేపట్టిన 4వ విడత రీసర్వే పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.లిఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చక్రాయపేట గ్రామంలో నాలుగవ విడత రీసర్వే పనులను చేపట్టడం జరుగుతోందని, ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా రీసర్వే పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో గ్రౌండ్ ట్రూ థింగ్, వెట్రైజేషన్, వ్యాలిడేషన్ పనులను పరిశీలించి, రీసర్వేపై రైతులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. రీసర్వే నోటీసులు సక్రమంగా



జారీ చేశారా అంటూ ఆరా తీయగా, జారీ చేశారు అంటూ రైతులు తెలిపారు. రీసర్వేకు రైతులు సహకారం అందించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రీసర్వేను వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఎడి రూప్లనాయక్, తహసీల్దార్ శేషారెడ్డి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



**సింగనమల సివిల్ సప్లై గోదాము తనిఖీ :**

అనంతరం సింగనమల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న సివిల్ సప్లై గోదామును జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో స్టాకు నిల్వలను, ఇతర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా ధ్వజారోహణం

- ధ్వజారోహణంకు హాజరైన టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు

**అంకుశం న్యూస్ హైదరాబాద్ ఫిబ్రవరి 17:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు మంగళవారం ఉదయం 10.30 గం.లకు శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, ప్రత్యేక పూజలు చేపట్టి ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. 18 గణాలను , ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్షణం. కంకణబట్టార్ గా శ్రీ పి.కృష్ణసాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

17-02-2026 ఉదయం ధ్వజారోహణం ( మేష లగ్నం ఉ. 10.30 11.00 గంటల వరకు)రాత్రి పెద్దశేష వాహనం18-02-2026ఉదయం చిన్నశేష వాహనంరాత్రి హంస వాహనం19-02-2026ఉదయం సింహ వాహనంరాత్రి ముత్యపుపందిరి వాహనం20-02-2026 ఉదయం కల్పవృక్ష వాహనంరాత్రి సర్వభూపాల వాహనం
21-02-2026 ఉదయం పల్లకీఉత్సవం (మోహినీ అవతారం) రాత్రి గరుడ వాహనం (రాత్రి 07.00 గం.ల నుండి 09.00 గం.ల వరకు)22-02-2026
ఉదయం హనుమంత వాహనం
రాత్రి గజ వాహనం 23-02-2026 ఉదయం సూర్యప్రభ వాహనం రాత్రి చంద్రప్రభ వాహనం 24-02-2026 ఉదయం రథోత్సవం రాత్రి అశ్వవాహనం 25-02-2026 ఉదయం చక్రస్నానం(ఉ. 08.00 నుండి 10.00 గంటల వరకు) రాత్రి ధ్వజావరోహణం ( సా. 6 నుండి రాత్రి 8 గంటల వరకు) 26.02.2026.మధ్యాహ్నం 03.00 గం.లకుపుష్పయాగం .జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా టిటిడి పటిష్ట చర్యలు చేపట్టింది. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టాలని కోరారు. చలువ పందిళ్లు, క్యూ లైన్లు, తాగునీరు, అన్నప్రసాదాలు, పటిష్ట సెక్యూరిటీ





ఏర్పాటు చేసారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. స్వామి వారి వాహన సేవలను శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, జూబ్లీహిల్స్ ఎస్వీ ఆలయ ఎల్.ఏ.సి ప్రెసిడెంట్ ఏ. వి. రెడ్డి, ఏఈవో రమేశ్, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ నిరంజన్, హరికృష్ణ, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు పురోగతిపై మంత్రి రామానాయుడుతో చర్చించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

- జిల్లేడుబండ రిజర్వాయర్ వేగవంతానికి కీలక చర్చలు 23 వేల ఎకరాలకు సాగునీరు ప్రాజెక్టు పురోగతిపై మంత్రుల సమీక్ష
- ప్రజల నీటి భద్రతే లక్ష్యం జిల్లేడుబండ ప్రాజెక్టుపై మంత్రి సత్యకుమార్ దూరదృష్టి
- రైతు ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం జిల్లేడుబండపై మంత్రి సత్యకుమార్ సమగ్ర సమీక్ష

**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 17:** నిధులు అడిగేవారిని చూశాను కానీ ఫలితాలు ఆలోచించే నాయకుడు సత్యకుమార్ మంత్రి రామానాయుడు ప్రశంసలు ఎంతమందికి లాభం? ఎలా అభివృద్ధి? ఇలా ఆలోచించే తొలి నాయకుడు సత్యకుమార్ అని రామానాయుడు ప్రశంస అందించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అసెంబ్లీ లాబీలో మంగళవారం ఉదయం జలవనరుల శాఖ మంత్రి నిమ్మకాయల రామానాయుడుతో ముదిగుబ్బ మండలం జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు పురోగతి గురిశీచి చర్చించారు. హంద్రీనీవా సుజల స్రవంతి (ఎచీూా) ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన జిల్లేడుబండ రిజర్వాయర్ ద్వారా సుమారు 23,000 ఎకరాలకు సాగునీరు, అలాగే తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు మొత్తం 2.41 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కల్పించే అంశంపై సమగ్రంగా చర్చించారు. ఇప్పటికే సుమారు రూ.200 కోట్లు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ మంజూరు అయిన నేపథ్యంలో, మిగిలిన నిధులు విడుదల చేసి ప్రాజెక్టును వేగవంతం చేయాలనే అంశం వారి మధ్య ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. విడుదలయ్యే నిధులను సమర్థవంతంగా వినియోగించి ఎంతమంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందో, ప్రాంతీయ అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో మంత్రి సత్యకుమార్ యాదవ్ మంత్రి



రామానాయుడుకు వివరించారు. గత ప్రభుత్వ కాలంలో వ్యక్తిగత ప్రయోజనాల కారణంగా జరిగిన లోపాలను కూడా చర్చలో ప్రస్తావిస్తూ, ప్రాజెక్టు పూర్తయితే సుమారు 1.50 లక్షల మందికి సాగునీటి లాభం, 5 లక్షల మందికి తాగునీటి ప్రయోజనం కలుగుతుందని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు.
మంత్రి సత్యకుమార్ ను అభినందించిన రామానాయుడు, మంత్రి రామానాయుడు స్పందిస్తూ ఇప్పటివరకు నన్ను ఇన్ని కోట్లు ఇవ్వండి అని మాత్రమే అడిగిన వారినే చూశాను; కానీ విడుదలైన నిధులను ఎలా వినియోగించాలి, దాని ద్వారా ఎంతమందికి లాభం చేకూరుతుంది, భవిష్యత్ అభివృద్ధి దిశ ఏమిటి అని ఆలోచించి వివరంగా చర్చించిన తొలి వ్యక్తి మీరు అంటూ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని ప్రశంసించారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగే నాయకత్వానికి ఇది నిదర్శనమని రామానాయుడు అభిప్రాయపడ్డారు.

## ద్విచక్ర వాహనంఅదుపుతప్పి యువకుడు దుర్మరణం

**విశాలాంధ్ర-రాప్తాడు:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. రాప్తాడు సీఐ శ్రీహర్ష తెలిపిన వివరాలు.. అనంతపురం రూరల్ మండలం ఏ.నారాయణపురం ఇందిరమ్మ కాలనీకి చెందిన శ్రీనివాసులు కుమారుడు దిలీప్ కుమార్ కర్ణాటకలోని దొడ్డబల్లాపూర్ నుండి పల్సర్ బైకులో ఇంటికి పయనమయ్యాడు. మరూరు టోల్ గేట్ దాటి వస్తుండగా కుక్క అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి కిందపడ్డాడు. తీవ్రగాయాలు కావడంతో మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి జాతీయ రహదారికి చెందిన వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా దిలీప్ కుమార్ దొడ్డబల్లాపూర్ లోని ఓ ప్రయివేటు కంపెనీలో సివిల్ ఇంజినీరింగ్ ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ కొలువు కోసం సన్నద్ధమవుతూ పోటీ పరీక్షలు రాసేవాడని తెలిసింది. ఆర్.ఆర్.బి పరీక్ష ఉండడంతో మంగళవారం తన బైకులో అనంతపురం వస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.



## కపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం

**అంకుశం న్యూస్ తిరుపతి ఫిబ్రవరి 17:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం త్రిశూలస్నానం వైభవంగా జరిగింది.





ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు శ్రీ నటరాజ స్వామివారు సూర్యప్రభ వాహనంపై అన్నారావు సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఉదయం 9 గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూలస్నానం నిర్వహించారు. కపిలేశ్వరస్వామివారి ఆయుధమైన త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు. పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ధ్వజావరోహణంతో శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల ఎముగియనున్నాయి. రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరుగనుంది. హరిబ్రహ్మాదులకే లభ్యం గాని పవిత్రపాదపద్మాలను హృదయ చక్రంలో నిలుపుకొని నిత్యం ధ్యానం చేసిన రాక్షసభక్తుడు రావణుడు. తపస్సంపన్నుడైన రావణుడు పరస్త్రీని చెరబట్టడమనే దుర్మార్గానికి పాల్పడటం, శిష్టులైన దేవతలకు హాని తలపెట్టడం వల్ల రామబాణానికి హతుడయ్యాడు. ఇలాంటి రావణుడిని వాహనంగా చేసుకుని శ్రీకపిలేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, ఆలయ అర్చకులు విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

## సింగనమల సిహెచ్సిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 17 :** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లోనిలిసింగనమల మండల కేంద్రంలోని సిహెచ్సిని జిల్లా కలెక్టర్





ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. మంగళవారం సిహెచ్సిని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చిన రోగులతో సేవలు మరియు వైద్యుల సమయాల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్యులు 24ఐ7 అందుబాటులో ఉన్నారని, సేవలు బాగా అందుతున్నాయని రోగులు తెలిపారు. వార్డుతో పాటు ఆసుపత్రిలోని అన్ని యూనిట్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రి చాలా చక్కగా మరియు బాగా నిర్వహించబడుతుందని మరియు సిహెచ్సి వైద్యుల సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి నుండి డిశ్చార్జ్ అయ్యేంతవరకు రోగుల సేవల కోసం చీవ×+వఆ హాస్పిటల్ పోర్టల్ గురించి మెడికల్ ఆఫీసర్ డా.కే.రోహినాథ్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ చీవ×+వఆ యాప్ ద్వారా పేషెంట్ యొక్క పూర్తి సమాచారం గురించి తెలుసుకోవడం భవిష్యత్తులో సులభంగా మారుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సిహెచ్సి ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషారెడ్డి, ఎంపీడీవో, ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 19వ తేదీ ధర్మవరం లో ఘనంగా శివాజీ మహారాజ్ 399వ జయంతి వేడుకలు..

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు...

**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 17:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు మేరకు ధర్మవరం పట్టణంలో ఫిబ్రవరి నెల 19వ తేదీ గురువారం సాయంత్రం హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి 399వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి ఆధ్వర్యంలో మహాశోభాయాత్రను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ శోభాయాత్ర ధర్మవరం పట్టణంలోని చౌడమ్మ గుడి, గాంధీనగర్ ప్రాంతం నుంచి ప్రారంభమై అటల్ బిహారీ వాజ్‌పేయి సెంటర్ వరకు వైభవంగా కొనసాగనుంది అని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గారు పరాయి స్త్రీని తన తల్లి, అక్క, చెల్లెలుగా భావించిన మహనీయుడు అని పేర్కొన్నారు. కులం, మతం, వర్గం, ప్రాంతం, భాష అనే భేదాలు లేకుండా జాతి సమైక్యత, దేశ సమగ్రత, ధర్మ పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడిగా ఆయన నిలిచారని చెప్పారు. ఏ రోజు సాయంత్రం సాయంత్రం నిర్వహించే శోభాయాత్రలో ధర్మవరం నియోజకవర్గంలోని యువత, మహిళలు, పెద్దలు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**అంకుశం క్రైమ్ న్యూస్ పుట్టపర్తి ఫిబ్రవరి 17:** శ్రీ సత్య సాయి జిల్లాలోబైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నేరాలకు పాల్పడితే అటువంటి వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ హెచ్చరించారు. బైండోవర్ కాలంలో నేరాలకు పాల్పడితే ఒప్పుకున్నటువంటి మొత్తాన్ని చెల్లించ లేకున్నా, అలా చెల్లించలేని పక్షంలో రిమాండ్ పంపడం జరుగుతుంది. లేపాక్షి మండలంలోని గౌరవ మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారు ఈరోజు బైండోవర్ అయిన ఓ వ్యక్తికి 15 రోజులు రిమాండుకు ఆదేశించారు.బైండోవర్ అయి కూడా నేరాలకు పాల్పడే వారికి జిల్లాలోనే ఒక హెచ్చరిక అని ఇకనుండి బైండోవర్ కాలంలో నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. లేపాక్షి మండలం కంచి సముద్రం గ్రామానికి చెందిన అద్దాల నారాయణస్వామి అనే వ్యక్తి గతంలో గొడవలు, అల్లర్లు మరియు మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసుల్లో బైండోవర్ చేయబడి ఉండగా, బైండోవర్ కాలంలో మళ్లీ నేరానికి పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ ఉత్తర్వుల మేరకు కోర్టులో చలాన్ చెల్లించాల్సి ఉండగా, అతను చెల్లించకపోవడంతో, దీచీూా 141 & 142 సెక్షన్ల కింద 15 రోజులు (03.03.2026 వరకు) జుడీషియల్ రిమాండ్‌కు పంపడం జరిగింది.నేరాలకు పాల్పడే వారు, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబడరని, అవసరమైతే చట్టంలోని గరిష్ట శిక్షలు విధిస్తామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు

